క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున శనివారం నల్లగొండ పట్టణంలోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏడీ శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బస్టాండ్, డాక్టర్స్ కాలనీ, నటరాజ్ టాకీస్ రోడ్డు, సతీష్‌నగర్‌లలో ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల : పట్టణంలోని ఇందిరానగర్‌లో స్వామి వివేకానంద యూత్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. యూత్ గౌరవ అధ్యక్షుడిగా కూరెళ్ళ లింగస్వామి, సలహాదారులుగా నోముల స్వామి, కుక్కల ముత్తయ్య, అధ్యక్షుడిగా పాల బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా సుంచు రవి, పోకల అశోక్, ప్రధాన కార్యదర్శులుగా జిట్ట కృష్ణ, బూడిద ప్రశాంత్, సహాయ కార్యదర్శులుగా అవిరెండి రమేష్, సుంచు శ్రీను, నకిరేకంటి నరేష్, కోశాధికారిగా కూరెళ్ళ రవి, ప్రచార కార్యదర్శిగా జిట్ట నరేష్, ప్రచార కమిటీ సహాయ కార్యదర్శులుగా రుద్రవరం మధు, జిట్ట శ్రీను, కార్యనిర్వాహక కార్యదర్శులుగా జిట్ట స్వామి, ఉప్పలపల్లి నగేష్, పాల శంకర్, కోళ్ళ స్వామి, వంగాల మహేష్‌లతోపాటు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మర్రిగూడ : మండలంలోని తిరగండ్లపల్లి గ్రామానికి చెందిన ఉడుతల జంగమ్మకు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.14వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును జంగమ్మ కుమారుడు లవకుమార్‌కు మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, యాస అమరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ బాయికాడి కొండల్‌గౌడ్, తిరగండ్లపల్లి సర్పంచ్ ఐతపాక జంగయ్య, జమ్ముల వెంకటేష్‌గౌడ్, మామిడి పరుశురాంగౌడ్, తన్నీరు యాదయ్యలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో అభివృద్ధి

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండలం తేరటపల్లి ఎంపీటీసీ పరిధిలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చొరవతో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గౌరిగ సత్తయ్య అన్నారు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తేరటపల్లి గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, కమ్మగూడెం, శేరిగూడెం గ్రామాల్లో రూ.40 లక్షలు, రూ.60 లక్షల నిధులు బ్రిడ్జి నిర్మాణానికి మంజూరయ్యాయన్నారు. మండలి కృష్ణ, సింగం వెంకటేశ్వర్లు, ఉపేందర్, మహేష్ పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

చండూరు : పద్దెనిమిది సంవత్సరాలు నిండిన యువతీయువకులు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దారు రవీందర్ రెడ్డి కోరారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం క్రమబద్ధమైన ఓటర్ల విద్య–ఎన్నికల భాగస్వామ్యంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఓటరు విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ గురువారావు, అరుణ్ కుమార్, రామలింగయ్య, వెంకట్ రెడ్డి, చైతన్య, సుధ, జ్యోతి, శ్రీనివాస్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

టెట్ కేంద్రాల పరిశీలన

చిట్యాల : పట్టణంలోని ఆరు పరీక్ష కేంద్రాల్లో శుక్రవారం జరిగిన టెట్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం జరిగిన మొదటి పేపర్‌కు 1440 మందికిగాను 1096 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన రెండో పేపర్‌కు 1440 మందికిగాను 1318 మంది హాజరయ్యారు. పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ దశరథ, ఆర్ఐ మల్లికార్జున్ ఉన్నారు.

చండూరు : మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు కేంద్రాల్లో టెట్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తంగా 960 అభ్యర్థులకు 665 మంది హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను స్టేట్ అబ్జర్వర్ నర్సింహ, గట్టుప్పల్ తహసీల్దారు లావణ్య, ఎంఈఓ గురువారావు పరిశీలించారు.

సమస్యలు పరిష్కరించాలి

మర్రిగూడ : పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్ రావుకు వినతిపత్రం అందజేశారు. గతంలో సమ్మె చేసినప్పుడు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి హనుమంతు, ఊరిపక్క లింగయ్య, పోలెపల్లి రాములునాయక్, ముత్తయ్య పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నా పోస్టర్ విడుదల

మునుగోడు : కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం ద్విచక్ర వాహనాలతోపాటు సేఫ్టీ మోకులను ఉచితంగా అందించాలని కల్లు గీతకార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న డిమాండ్ చేశారు. ఈ నెల 22న హైదరాబాద్‌లో నిర్వహించనున్న కల్లు గీత కార్మికుల మహా ధర్నా పోస్టర్‌ను శుక్రవారం చీకటిమామిడి గ్రామంలో ఆయన విడుదల చేసి మాట్లాడారు. సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పల గోపాల్, కర్నాటి దశరథ, భిక్షం, యాదగిరి, అంజయ్య, లక్ష్మీపతి, లింగయ్య, శ్రీను, అంజయ్య, సాయిలు పాల్గొన్నారు.

పంచాయతీలకు అదనపు ఆదాయం

- పల్లె ప్రగతిలో భాగంగా డంపింగ్ యార్డులు మంజూరు
- నకిరేకల్ మండలంలో 17 నిర్మాణం
- యార్డుల్లో ఎరువులు తయారు చేసి రైతులకు విక్రయం


చందంపల్లిలో నిర్మాణం పూర్తయిన డంపింగ్ యార్డు


ఎరువుల తయారీకి నిర్మించిన షెడ్లు

నకిరేకల్ : పల్లె ప్రగతిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డులు నిర్మించింది. అన్ని గ్రామాల్లో చెత్త నిల్వ చేసేందుకు డంపింగ్ యార్డులు నిర్మించి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంలో ప్రభుత్వం డంపింగ్‌యార్డుల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. డంపింగ్ యార్డులు వినియోగంలోకి రావడంతో పల్లెల్లోని వీధుల్లో చెత్త సమస్యకు చెక్ పడినట్లయింది. గతంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉపాధి హామీ పథకం కింద గ్రామపంచాయతీల్లో డంపింగ్ యార్డుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినప్పటికీ ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం, స్థలాల కొరతతో ఈ ప్రక్రియ గతంలో నత్తనడకన సాగింది.

ట్రాక్టర్లలో చెత్త సేకరణ

రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డు నిర్మించాలని ప్రధాన ఎజెండాగా చేర్చడంతో పల్లెల్లో డంపింగ్ యార్డులు వినియోగంలోకి వచ్చాయి. నకిరేకల్ మండలంలో మొత్తం 17 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఒక్కో గ్రామ పంచాయతీలో రూ.2.40 లక్షల నుంచి రూ.3లక్షల వరకు డంపింగ్ యార్డు నిర్మాణానికి ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. మొత్తం 17 గ్రామ పంచాయతీల్లో డంపింగ్ యార్డుల నిర్మాణం పూర్తయింది. డంపింగ్ యార్డుకు వచ్చిన తడి, పొడి చెత్తను వేరు చేసి ఎరువుల తయారీ కోసం రేకుల షెడ్లను కూడా నిర్మించారు. డంపింగ్ యార్డులో వేరుచేసిన చెత్తతో ఎరువులను తయారు చేసి అదే గ్రామంలోని రైతులకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పంచాయతీ నిర్ణయం మేరకు సరఫరా చేయాలని ప్రణాళిక రూపొందించారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో చెత్తను సేకరించడానికి ఒక ట్రాక్టర్‌ను కూడా ప్రభుత్వం అందించింది. ఈ ట్రాక్టర్‌లో గ్రామంలోని చెత్తను సేకరించి డంపింగ్ యార్డులకు తరలిస్తున్నారు. డంపింగ్ యార్డుల్లో చెత్తతో ఎరువు తయారు చేసి రైతులకు విక్రయించడం వల్ల పంచాయతీలకు అదనపు ఆదాయం లభిస్తోంది. గ్రామాల్లో చెత్త సమస్యకు పూర్తి పరిష్కారం లభించడంతోపాటు రైతుల పొలాలకు కూడా తక్కువ ధరకు ఎరువు లభిస్తోంది.

వినియోగంలోకి తెచ్చాం



గ్రామాల్లో చెత్తకు సంబంధించిన సమస్యలు ఉండొద్దని పల్లె ప్రగతిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డులను మంజూరు చేసింది. ఇప్పటికే నకిరేకల్ మండలంలో 17 గ్రామాల్లో డంపింగ్ యార్డుల నిర్మాణ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చాం. ఎరువుల తయారీ కూడా మొదలు పెట్టాం.

–రమణయ్య, ఉపాధి హామీ ఏపీఓ, నకిరేకల్

ఎరువులు కొనే భారం తప్పింది



మా గ్రామంలో నిర్మించిన డంపింగ్ యార్డులో ఎరువులు తయారు చేస్తున్నాం. ఎరువును మొక్కల పెంపకం కోసం నర్సరీలో వినియోగించుకుంటున్నాం. దీంతో మాకు ఎరువులు కొనే భారం తప్పింది. డంపింగ్ యార్డులు ఉపయోగకరంగా ఉన్నాయి.

–ఏకుల కవిత, సర్పంచ్, పాలెం, నకిరేకల్ మండలం

కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ


నకిరేకల్ : కడపర్తిలో గొర్రె పిల్లలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి : సీఎం కేసీఆర్ పాలనతో గ్రామాలకు మహర్దశ వచ్చిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతేపల్లి మండలంలోని చెర్కుపల్లి గ్రామంలో రూ.15లక్షల నిధులతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు, రూ.68 లక్షల వ్యయంతో చేపట్టనున్న తుంగతుర్తి నుంచి భీమారం వరకు బీటీ రోడ్డు మరమ్మతు పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాలు అభివృద్ధిపథంలో పయనిస్తున్నాయని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్‌కు ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ బంటు మహేందర్, సర్పంచులు బడుగుల శ్రీనివాస్‌యాదవ్, కొండ సరితసైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బొప్పని సురేష్, అలుగుబెల్లి సంజీవరెడ్డి, కానుగు యాదగిరి, మారం మీనారెడ్డి, వంటల చేతన్ పాల్గొన్నారు.

మెడికల్ విద్యార్థినికి చేయూత

చిట్యాల : కాకతీయ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ రెండో సంవత్సరం చదువుతున్న మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన దేశపాక రేణుక కాలేజీ ఫీజు చెల్లించే పరిస్థితి లేక ఆర్థిక ఇబ్బందులు పడుతోంది. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం విద్యార్థిని రేణుకకు నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షం, బీఆర్ఎస్ నాయకులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, పెర్క సైదులు, కృష్ణయ్య పాల్గొన్నారు.

గొల్ల కురుమల అభివృద్ధికి కృషి

నకిరేకల్ : గొల్ల కురుమల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మండలం కడపర్తి గ్రామంలో శుక్రవారం రెండో విడత గొర్రెల పిల్లలను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ గొర్ల సరితావీరయ్య పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన ఎమ్మెల్యేలు

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును హైదరాబాద్‌లో నకిరేకల్, దేవరకొండ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య రవీంద్రకుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కట్టంగూరు మండలం బొల్లేపల్లి–చిన్న సూరారం బీటీ రోడ్డుకు రూ.3.65 కోట్లు మంజూరు చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు.

సమగ్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలి


మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మమ్మ

శాలిగౌరారం : మండల సమగ్ర అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీపీ గంట లక్ష్మమ్మ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి ప్రభుత్వ శాఖల అధికారులు పూర్తిస్థాయిలో హాజరుకాకపోగా కనీసం ఆయా శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను కూడా సమావేశానికి అందించకపోవడం గమనార్హం. మండలంలోని ప్రధాన సమస్యలు చర్చించే సమయంలో మండల అధికారులు సమావేశంలో లేకపోవడంతో ప్రధాన సమస్యలు చర్చకు రాకుండానే పోయాయి. మండలంలోని ప్రధాన రోడ్లు అధ్వానంగా మారాయని రోడ్ల పరిస్థితిపై ప్రతి సమావేశంలో సభ దృష్టి తీసుకువచ్చినా ఫలితం లేకుండా పోతోందని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఏఈ మాట్లాడుతూ మండలంలోని ప్రధాన రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని, సాంకేతిక అనుమతులు రాగానే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి రోడ్ల నిర్మాణాలు చేపడతామన్నారు. శ్మశానవాటికలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలంటూ సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకురాగా.. విద్యుత్ సౌకర్యం కోసం నిర్ణీత రుసుం చెల్లిస్తే అంచనాలు వేసి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని విద్యుత్ ఏఈ తెలిపారు. గ్రామీణ క్రీడా ప్రాంగణాల అభివృద్ధి పనుల బిల్లులు మంజూరు చేయాలని సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ తాళ్ళూరి మురళి, వైస్ ఎంపీపీ కందుల అనితారెడ్డి, తహసీల్దార్ పాల్ సింగ్, ఎంపీడీఓ లక్ష్మయ్య, అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

దాడిచేసిన వారిని శిక్షించాలి

నల్లగొండ టౌన్ : హుజూర్‌నగర్ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్‌పై దాడికి యత్నించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని రజక సంఘం జిల్లా నాయకుడు చిలకరాజు చెన్నయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో చిక్కుళ్ల రాములు, పగిళ్ల సైదులు, లకడాపురం వెంకన్న, సతీష్, దూదిగాని సత్తయ్య, చేపూరి వెంకన్న, అంజయ్య, దామనూరి శ్రీను, భీమనపల్లి శంకరయ్య, గోపి, రాములు, శంకర్, మారయ్య, ఐతగోని జనార్దన్‌గౌడ్, సత్తయ్య పాల్గొన్నారు.

డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన పలువురు విద్యార్థులు మండల స్థాయి స్కూల్ గ్రేమ్స్ ప్రతిభ కనబర్చి డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం చెన్నూరు నర్సింగరావు శుక్రవారం తెలిపారు. ఖోఖో పోటీల్లో కె.శిరీష, ఏ.సంజన, కె.శ్రీవల్లి, జె.అక్షయ, జె.అఖిల, ఎస్.హన్సిక, జే.రామ్‌చరణ్, బి.నాగచైతన్య, కబడ్డీలో జి.రిషిక, బి.అక్షిత, ఎస్.అక్షిత, బి.రామ్‌కిరణ్, వాలీబాల్‌లో బి.నాగచైతన్య, ఎస్.వైశాలి, ఎస్.అభినయ్య, బి.అఖిల ఎంపికయ్యారు. డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను సర్పంచ్ రత్నం పుష్ప, ఎంపీటీసీ దుబ్బ పద్మ, ఉప సర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ బత్తుల నర్సింహులు అభినందించారు.

ఓక్ ట్రీ విద్యార్థుల ప్రతిభ

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని ఓక్ ట్రీ పాఠశాల విద్యార్థులు నల్లగొండలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన పి.ధీరజ్ అండర్–17 విభాగం, జె.విమల్, బి.కార్తీక్, ఎం.నిశాల్, జె.మజీదీప్, బి.విగ్నేష్, పి.దీపక్ అండర్–14 విభాగంలో డివిజన్ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గింజల నరేందర్‌రెడ్డి, డైరెక్టర్ గడ్డం మంగారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు వి.రాజ్యలక్ష్మి , ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

కేతేపల్లి : ఎన్నికల హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను కాంగ్రెస్ నాయకులు ప్రజలకు వివరించాలని టీపీసీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ.యూసుఫ్‌జానీ కోరారు. కాంగ్రెస్ తిరగబడదాం.. తరిమి కొడతాం కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను శుక్రవారం ఆయన కేతేపల్లిలో ఇంటింటికీ పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బయ్య ముత్తయ్య, మట్టి ఆంతోని, రాములు, పల్లె గుర్వయ్య, దోమలపల్లి శ్రీను, గుండు వెంకటేశ్వర్లు, మట్టి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో 30 శాతం రిజర్వేషన్ కల్పించాలి


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షురాలు మాధవి

నల్లగొండ : మహిళలకు చట్టసభల్లో 30 శాతం రిజర్వేషన్ కల్పించాలని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి డిమాండ్ చేశారు. అఖిల భారత మహిళా కాంగ్రెస్ 40వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నల్లగొండలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నేడు మహిళలు ఉన్నత స్థానాల్లో ఉద్యోగాలు, వ్యాపారాల్లో స్థిరపడడానికి కారణం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలేనని అన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టి 9 సంవత్సరాలు గడుస్తున్నా మహిళా బిల్లుకు మోక్షం లేదని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు పెరిగాయని అన్నారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు సుజాత, పార్టీ నేతలు స్వరాజ్యలక్ష్మి, భాగ్య, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తి పెంపొందించుకోవాలి


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండలోని ఎన్జీ కాలేజీ మైదానంలో కె.బి.ఆర్ క్రికెట్ కప్ సీజన్–2ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులు తమకు నచ్చిన క్రీడల్లో పాల్గొని విజయబావుట ఎగురవేయాలని కోరారు. కె.బి.ఆర్ కప్‌తోపాటు మొదటి బహుమతి రూ.80,116, ద్వితీయ బహుమతి రూ.40,116 ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అందించనున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకుడు ఆసిస్ తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ షీల్డులు బహూకరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు జమాల్‌ఖాద్రీ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి


నల్లగొండ టౌన్ : సీడీపీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

నల్లగొండ టౌన్ : అంగన్‌వాడీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీడీపీఓ కార్యాలయం ఎదుట ఉద్యోగులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. సమ్మెలో భాగంగా ఉద్యోగులు చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించకుండా అంగన్‌వాడీల్లో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని విమర్శించారు. సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. సమ్మెకు టీడీపీ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్‌వీ యాదవ్, ఎంఏ రఫి, బీజేపీ నాయకుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎండీ సలీం, దండెంపల్లి సత్తయ్య, అద్దంకి నర్సింహ, సైదాచారి, కె.విజయలక్ష్మి, ప్రమీల, యాదమ్మ, ప్రకృతాంబ, పాదూరి లక్ష్మి, సునంద, జ్యోతి, సముద్రమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

చండూరు : అంగన్‌వాడీ కేంద్రాలపై దాడులు చేస్తూ.. తాళాలు పగులగొట్టడం వెంటనే ఆపాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. చండూరులో అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న సమ్మెకు శుక్రవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా సమ్మెను విచ్ఛిన్నం చేయాలనుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామలింగయ్య, బొడ్డు వెంకన్న, వెంకటేశం, అంగన్‌వాడీ సిబ్బంది జగదీశ్వరి, కేదారి, సునిత, నిర్మల తారక, శోభ, జ్యోతి, రమణ కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : మండలంలోని అంగన్‌వాడీ సిబ్బంది చేపట్టిన సమ్మె శుక్రవారం 5వ రోజు కొనసాగింది. సిబ్బంది కేంద్రాలను మూసివేసి మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. సమ్మె చేస్తున్న సిబ్బందికి వివిధ పార్టీల, సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సంఘం మండల కార్యదర్శి అన్నపూర్ణ, లలిత, రాధిక, పద్మ, ప్రమీల, లక్ష్మి, వినోద, శోభ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ కోసం కొనసాగుతున్న దీక్షలు


మునుగోడు : దీక్షలో పాల్గొన్న నాయకులు

నాంపల్లి : పాత తాలుకా కేంద్రమైన నాంపల్లిలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నాంపల్లిలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం మూడో రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, సీపీఐ సహాయ కార్యదర్శి వెంకటయ్య, కర్నాటి శ్రీను, బుషిపాక నర్సింహ, పానుగంటి మహేష్, నాంపల్లి సతీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : మునుగోడులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవిముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. మునుగోడులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఐదు రోజులుగా అంబేద్కర్ చౌరస్తా వద్ద చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు శుక్రవారం రవితోపాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మద్దతు పలికి దీక్షలో కూర్చున్నారు. మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న, జాల వెంకన్నయాదవ్, జక్కలి శ్రీను, సైదులు, అనంత లింగస్వామి, ముచ్చపోతుల శ్రీనివాస్, చెల్లమల్ల వెంకట్ రెడ్డి, గణేష్, నాగరాజు పాల్గొన్నారు.

గణపతి విగ్రహాల పంపిణీ

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు నాగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 400 గణపతి విగ్రహాలను పంపిణీ చేసినట్లు బీజేపీ నాయకుడు నాగం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. నల్లగొండలోని డీవీకే రోడ్డులో గణపతి విగ్రహాల తయారీ కేంద్రం వద్ద విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని, అవసరమైన వారు విగ్రహాలను తీసుకోవాలని కోరారు. పకీరు మోహన్‌రెడ్డి, కంకణాల నాగిరెడ్డి, గడ్డం మహేష్ పల్‌రెడ్డి నరేందర్‌రెడ్డి, పెరిక మునికుమార్, ముత్యాల శంకర్‌రెడ్డి, మధు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయం ప్రారంభం

నకిరేకల్ : బీజేపీ మండల శాఖ కార్యాలయాన్ని శుక్రవారం నకిరేకల్ పట్టణంలో బీజేపీ మండల అధ్యక్షుడు యానాల శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. మండల వెంకన్న, గుడుగుంట్ల సాయన్న, జిల్లా డాకయ్య, కొండేటి శ్రీను, తాటికొండ రాంమూర్తి, గర్రె మురళీమోహన్, బుడిగె సైదులు, చెవుగోని నాగయ్య, నాగరాజు, చెనగాని సైదులు పాల్గొన్నారు.

కొనసాగిన రిలే దీక్షలు


దీక్షలో కూర్చున్న ఉద్యోగులు

నల్లగొండ : సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారం 12వ రోజు కొనసాగాయి. దీక్షకు గెజిటెడ్ హెచ్ఎం డి.ధర్మానాయక్ మద్దతు తెలిపారు. దీక్షలో సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం మహిళా అధ్యక్షురాలు కేసాని లక్ష్మి మాట్లాడుతూ మహిళలకు 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొడోజు శ్రీధర్, గన్నెబోయిన లింగయ్య, కొండ చంద్రశేఖర్, అంబర్ల సత్యనారాయణ, దేవదాసు, చింతరెడ్డి వెంకటేశ్వర్లు, వెంకటక్రిష్ణా, దుబ్బ పరమేష్, విజయభాస్కర్, యాదగిరి, ప్రవీణ పాల్గొన్నారు.

బీజేపీ జెండా ఎగురవేస్తాం

నకిరేకల్ : రాబోయే ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని బీజేపీ రాష్ట్ర కో ఇన్‌చార్జ్ అరవింద మీనన్ అన్నారు. ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఆయన నకిరేకల్‌లో శుక్రవారం కొద్దిసేపు ఆగారు. ఇటీవల గాయపడిన బీజేపీ పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనుగౌడ్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా అరవింద మీనన్ మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ పాలనకు ప్రజలు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, నాయకులు మైల నర్సింహ, చెవుగోని నాగయ్యగౌడ్, గుర్రం నాగచంద్రు, సింగిరెడ్డి శ్యాంరెడ్డి, వనం వేణు, మిర్యాల యాదగిరి, జానయ్య, తదితరులు ఉన్నారు.

17న స్వచ్ఛ అమృత్ మహోత్సవ్

నకిరేకల్ : స్వచ్ఛ అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా కాలుష్యాన్ని నిర్మూలించడం, ఇంధన పొదుపుపై ఈ నెల 17న నకిరేకల్‌లో సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. 17న ఉదయం 9 గంటలకు ప్రధాన కూడలి నుంచి పెద్ద చెరువు మీదుగా యాత్ర సాగుతుందన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కరపత్రాలను చైర్మన్ విడుదల చేశారు. మున్సిపల్ కమిషనర్ బాలాజీ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి,వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థిక బలోపేతానికే సంక్షేమ పథకాలు

శాలిగౌరారం : పేద ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేయడానికే బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకంటి శ్రీనివాస్ అన్నారు. శాలిగౌరారం మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామంలో శుక్రవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో తాటిపాముల వెంకటేశ్వర్లు, సురేశ్, దేవరకొండ దశరథ, సహదేవ్, బాలకృష్ణ, ఇంద్రకంటి జానయ్య, నక్కల నరేశ్, ప్రశాంత్, అశోక్, సుధాకర్ పాల్గొన్నారు.

రుణాలు అందజేత

కనగల్ : రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జి యడవల్లి పీఏసీఎస్ చైర్మన్ దోటి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పీఏసీఎస్ సెంటర్‌లో ఇటీవల రుణాలు మాఫీ అయిన రైతులకు నూతన రుణాలను ఆయన అందజేసి మాట్లాడారు. ఆయన వెంట పీఏసీఎస్ సిబ్బంది శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు, రైతులు తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

మునుగోడు : మండలంలోని కోతులారం గ్రామంలో విద్యుదాఘాతానికి గురై ఎద్దు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. అదే గ్రామానికి చెందిన కందుల బాలరాజు తనకున్న రెండు ఎద్దులను మేతకు వదిలేశాడు. ఒక ఎద్దు అదే భూమిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి మేస్తుండగా విద్యుతాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది.

ఘనంగా ఇంజనీర్స్ డే


కేక్ కట్ చేస్తున్న జునైద్ హష్మి

నల్లగొండ : మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో ఇంజనీర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్‌డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ కే.సురేష్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు ముజీబ్, వంశీకృష్ణ యాదయ్య, డీఈలు జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు మధు, లీలావతి నరసింహ అల్తాఫ్ శ్రీనివాస్, ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్ : మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా శుక్రవారం నల్లగొండ పట్టణంలోని హష్మీ కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీర్ జునైద్ హష్మి ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు సతీష్, అజహర్, భిక్షం, అజీమ్, ముజాయిద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కోమటిరెడ్డి ఆర్థికసాయం

నల్లగొండ : మున్సిపాలిటీ పరిధిలోని ఆర్జాలబావికి చెందిన పెంటమల్ల మారమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందింది. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి శుక్రవారం మారమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పంపిన రూ.10 వేల నగదును అందజేశారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మందడి శ్రీనివాసరెడ్డి, గాదరి రవి తదితరులు ఉన్నారు.

డ్రెయినేజీ పనులు పూర్తి చేయాలి

నల్లగొండ టూటౌన్ : పట్టణంలో ప్రధాన రహదారుల వెంట చేపడుతున్న డ్రెయినేజీల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి సంబంధిత కాంట్రాక్టర్‌లను ఆదేశించారు. శుక్రవారం నీలగిరి పట్టణంలోని బస్టాండ్ రోడ్, మిర్యాలగూడ రోడ్‌లలో పర్యటించి డ్రెయినేజీ పనులు, మీడియం లైటింగ్ ఏర్పాట్ల పనులను పరిశీలించారు. అభివృద్ధి, సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైతే కార్మికుల సంఖ్య పెంచాలని సూచించారు. అనంతరం హరిత శుక్రవారంలో భాగంగా 5వ వార్డు మహిళా ప్రాంగణం రోడ్‌లో మున్సిపల్ నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకన్న, ఏసీపీ నాగిరెడ్డి, ఏఈ రవీందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్‌రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న కమిషనర్ రమణాచారి